జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
శనివారం | 15 | నవంబర్ | 2025 ◆ పేజీలు : 9



## పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల

- రఘునాథపాలెం మండలం రజబ్ అలీ నగర్ లో పొలాలు సందర్శించిన మంత్రి తుమ్మల
- పామాయిల్ సాగు చేయాలని రైతులకు సూచన



**రఘునాథపాలెం, ప్రజాజ్యోతి:** పత్తి మొక్కజొన్న సాగుకు బదులు పామాయిల్ సాగుతో రైతులకు లాభాలు వస్తాయని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంత్రి రఘునాథ పాలెం మండలంలో శుక్రవారం

మిగతా 2 లో...



## ఆయిల్ పామ్ సాగుతో
# రైతులకు లాభాల పంట

- జనవరి -2026 లో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ట్రయల్ రన్ నిర్వహించాలి
- కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం
- కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల

**రాష్ట్ర వ్యవసాయ,మార్కెటింగ్,సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట పండుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శుక్రవారం కొణిజెర్ల మండలం అంజనాపురంలో ఏర్పాటు చేస్తున్న గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో 6 మండలాలు, కొత్తగూడెం జిల్లాలో 4 మండలాల పరిధిలో విస్తృతంగా ఆయిల్ పామ్ పంట సాగు అవుతున్నందున గోద్రెజ్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ నిర్మాణం జరుగుతుందని, ఎట్టి పరిస్థితుల్లో జనవరి 2026 లో ట్రయల్ రన్ జరిగేలా చూడాలని అన్నారు. ఏర్పాటు పనులు 2 షిఫ్టులలో జరగాలని మంత్రి ఆదేశించారు.ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ వల్ల ప్రత్యక్షంగా 200, పరోక్షంగా 700 మందికి ఉపాధి లభిస్తుందని అన్నారు. గోద్రెజ్ కంపెనీ రిఫైనింగ్ ఫ్యాక్టరీ కూడా ఇక్కడ ఏర్పాటు చేస్తామని అన్నారు. గోద్రెజ్ కంపెనీ తో సీడ్ గార్డెనింగ్ ఏర్పాటు కూడా

మిగతా 2 లో...



## భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
- రెవెన్యూ సదస్సుల భూ సమస్యల పరిష్కారంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన జిల్లా కలెక్టర్

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక రెవెన్యూ భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సంబంధిత అధికారులను హెచ్చరించారు.రెవిన్యూ సదస్సు దరఖాస్తుల పరిష్కారంపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి, శుక్రవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ప్రజలకు ఉన్న భూ సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టిసారించిందని, భూ భారతి దరఖాస్తులు, పెండింగ్ సాదా బైనామా , రెవెన్యూ సదస్సు దరఖాస్తులు యుద్ధ ప్రాతిపదికన పరిష్కరించాలని ఆదేశించారు.గతంలో పలు మార్లు సమావేశాలు నిర్వహించి సూచనలు చేసినప్పటికీ కొన్ని మండలాల్లో ఆశించిన పురోగతి లేదని అన్నారు. పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం వరకు సెలవుల్లో కూడా అధికారులు పూర్తి స్థాయిలో పని చేయాలని

మిగతా 2 లో...

## చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణకు కృషి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి
- చింతకాని మండలం మత్కేపల్లి గ్రామ తుమ్మలమ్మ చెరువును పరిశీలించిన వెట్ ల్యాండ్ కమిటీ



**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) గుర్తించి వాటి పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.చింతకాని మండలం మత్కేపల్లి గ్రామ తుమ్మలమ్మ చెరువును వెట్ ల్యాండ్ కమిటీ తో కలిసి అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి పరిశీలించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ చిత్తడి నేలలు గుర్తించడం ద్వారా భూమి యాజమాన్యం ఎట్టి పరిస్థితుల్లో మారదని, రైతులు, భూయజమానులు ఎవరు అనవసర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. చిత్తడి నేలల్లో పరిమితులు మాత్రమే అమలు చేయడం జరుగుతుందని అన్నారు.నది,ఇతర నీటి వనరుల తీర ప్రాంతంలో లోతు తక్కువగా ఉండి ఎక్కువ కాలం నీటి నిల్వ ఉండే భూములను చిత్తడి భూముల (వెట్ ల్యాండ్) అంటారని, ఈ భూముల సంరక్షణ కోసం 2017 సంవత్సరంలో

మిగతా 2 లో...

## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీతో గెలిచిన సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన సంబురాలు నిర్వహించనైనది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని అత్యధిక మెజారిటీతో గెలిపించిన జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపి,వారి గెలుపు కొరకు అహర్నిశలు కష్టపడిన నాయకులకు,కార్యకర్తలకు దయవాదాలు తెలిపినారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ

మిగతా 2 లో...

# ఆయిల్ పామ్ సాగుతో రైతులకు లాభాల పంట





(మొదటి పేజీ తరువాయి...)
సీఎం రేవంత్ రెడ్డి ఎంటయూ కుదుర్చుకోవడం జరిగిందని, దానికి సంబంధించిన భూమి త్వరలోనే అప్పగించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. భారతదేశం ఇప్పటికే 97 శాతం పైగా ఆయిల్ ఇతర దేశాల నుంచి దిగుబడి చేసుకుంటుందని అన్నారు. రైతులు ఎటువంటి సంకోచం లేకుండా ఆయిల్ పామ్ పంట సాగు ప్రారంభించాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం దిగుమతి విధానాలతో రైతులకు నష్టం జరుగుతున్నదని, ఆయిల్ పామ్ పంటకు కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధర ప్రకటించాలని అన్నారు. రాబోయే 3 సంవత్సరాలలో దేశంలోనే అత్యధికంగా ఆయిల్ పామ్ రాష్ట్రంలో సాగు అవుతుందని అన్నారు. సిద్దిపేటలో 125 టన్నుల సామర్థ్యంతో ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి, వినియోగంలో ఉందని తెలిపారు.పెద్దపల్లిలో తిరుమల ఆయిల్ కంపెనీ నిర్మించే ఫ్యాక్టరీ జనవరి 2026, వనపర్తి లో నిర్మాణం జరిగే ఫ్యాక్టరీ ఫిబ్రవరి 2026, సత్తుపల్లి లో ఆయిల్ ఫెడ్ నిర్మిస్తున్న ఫ్యాక్టరీ జూన్ 2026 నాటికి సిద్ధం అవుతాయని, రాబోయే సంవత్సరంలో దాదాపు 7 ఆయిల్ ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు ప్రారంభం అవుతాయని అన్నారు. రాష్ట్రంలో 14 ప్రయివేటు, 7 ఆయిల్ ఫెడ్ ద్వారా ఫ్యాక్టరీలు ఉన్నాయన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 2 లక్షల 75 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు ఉందని, వచ్చే సంవత్సరం మరో 3 లక్షల ఎకరాలకు ఆయిల్ పామ్ సాగు విస్తీర్ణం జరగాలని అన్నారు. 3 సంవత్సరాల క్రితం పంట వేసిన రైతులకు నేడు పంట దిగుబడి ప్రారంభమైందని, దీనిని పరిశీలించి ఇతర రైతులు కూడా ఆయిల్ పామ్ పంట వైపు దృష్టి సారించాలని అన్నారు. గిరిజన ప్రాంతాలలో సోలార్ సిస్టం తో ఆయిల్ పామ్ పంట వేసుకునేలా కృషి చేస్తున్నామని అన్నారు.అన్నింటికంటే చవక,అన్నింటికంటే ఆరోగ్యవంతమైంది పామాయిల్ అని, ఇతర పంటల కంటే ఆదాయం ఎక్కువని మంత్రి అన్నారు. ఆకాలవర్షాలు,రాళ్ళవానలు, చీడపీడల వల్ల ఇబ్బందులు రావని, కోతులు,అడవి పందుల భయం ఉండదని,మందులు, సాగు ఖర్చు తక్కువని తెలిపారు. స్థానిక నేతలు,అధికారులు రైతుల్లో అవగాహన కల్పించి, సాగుకు మల్లేలా ప్రోత్సహించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు




(మొదటి పేజీ తరువాయి...)
కలెక్టర్ ఆదేశించారు. రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు చేపట్టనున్నట్లు కలెక్టర్ హెచ్చరించారు.ఆన్ లైన్ లో ఉన్న సాదా బైనామా దరఖాస్తుల పరిశీలన వెంటనే ప్రారంభించాలని, డెస్క్ పరిశీలన ద్వారా అనర్హుల దరఖాస్తులను తిరస్కరించి ఆర్డీఓకు ఫార్వార్డ్ చేయాలని అన్నారు. నిబంధనల ప్రకారం అర్హత ఉన్న దరఖాస్తులకు జి.పి.ఓ., ఆర్.ఐ, సర్వేయర్ ద్వారా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని కలెక్టర్ ఆదేశించారు.సాదా బైనామా దరఖాస్తులలో అమ్మకందారుల రికార్డ్ సరిగ్గా లేకపోతే తిరస్కరించాలని,ప్రభుత్వ భూములు, నాలాలు, చెరువు ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ పరిధిలో భూముల పట్టా కోసం సాదా బైనామా దరఖాస్తులు వస్తే నేరుగా తిరస్కరించవచ్చని, వీటిని డెస్క్ పరిశీలన ద్వారా గుర్తించాలని, ఈ ప్రక్రియ ప్రతి మండలంలో ఆదివారం నాటికి పూర్తి చేయాలని అన్నారు.ప్రతి భూ సమస్య దరఖాస్తు సంబంధించి తిరస్కరిస్తే కారణాలు స్పష్టంగా తెలియజేస్తూ ఆన్ లైన్ లో నమోదు చేయాలని అన్నారు. మండలాలను ఆకస్మికంగా తనిఖీ చేసే సమయంలో తిరస్కరించిన దరఖాస్తులను ర్యాండంగా చెక్ చేయడం జరుగుతుందని అన్నారు.రెవెన్యూ సదస్సులలో వచ్చిన సాదా బైనామా దరఖాస్తులు, అసైన్మెంట్ దరఖాస్తులు పక్కన పెట్టి మిగిలిన 16 వేల దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు.సమీక్ష లో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రతి మండల పరిధిలో 2 నుంచి 3 బయోమెట్రిక్ డివైజ్ లు పెట్టుకొని త్వరగా పెండింగ్ దరఖాస్తుల స్క్రూటినీ పూర్తి చేయాలని అన్నారు.అనంతరం మండలాల వారీగా సాదా బైనామా, రెవెన్యూ సదస్సుల దరఖాస్తుల స్క్రూటినీ సమీక్షిస్తూ పలు సూచనలు చేశారు.ఈ వీడియో సమావేశంలో కల్లూరు నుండి సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్,వివిధ మండలాల నుండి తహసీల్దార్లు, కలెక్టరేట్ ఏఓ. కె. శ్రీనివాసరావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొలం బాట పట్టిన రాష్ట్ర వ్యవసాయ మంత్రి తుమ్మల



(మొదటి పేజీ తరువాయి...)
పర్యటన సందర్భంగా మార్గమధ్యలో రజబ్ అలీ నగర్ గ్రామంలోని పొలాలను సందర్శించారు. బాణోత్ వీరన్న– విజయ లకు చెందిన పొలం వద్దకు వెళ్లి, ఏ పంట వేస్తున్నది, గతంలో ఎంత దిగుబడి వచ్చింది అడిగి తెలుసుకున్నారు. పత్తి, మొక్కజొన్నల పంటల సాగుకు ప్రత్యామ్నాయంగా పామాయిల్ సాగు చేపట్టాలని మంత్రి రైతులకు వివరించారు. మొక్కజొన్న సాగు చేస్తున్న రైతు పొలం వద్ద ఆగి పామాయిల్ సాగు చేయాలని రైతులకు అవగాహన కల్పించారు. తక్కువ పెట్టుబడితో దీర్ఘకాలం లాభాలు ఉంటాయని వివరించారు. మొక్కలు, డ్రిప్ పరికరాలు, ఎరువులు సబ్సిడీ సాయం అందిస్తామని పామాయిల్ సాగు తో రైతులకు మహర్దశ పడుతుందని మంత్రి వెల్లడించారు. ఆకాలవర్షాలు, రాళ్ళవానలు, చీడపీడలు, కోతులు, అడవి పందులతో ఇబ్బందులు ఉండవని, మందులు, ఖర్చులు తక్కువని అన్నారు. మంచి డిమాండ్ ఉందని, పండిన పంట మార్కెటింగ్ కి ఎలాంటి సమస్యలు లేవని తెలిపారు. గ్రామాల్లో నేతలు, ఉద్యాన శాఖ అధికారులు పామాయిల్ సాగు ప్రోత్సహించాలని మంత్రి దిశానిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు

## చిత్తడి నేలలు (వెట్ ల్యాండ్) పరిరక్షణకు కృషి

(మొదటి పేజీ తరువాయి...)
ప్రభుత్వం కొన్ని నిబంధనలు ప్రవేశపెట్టిందని అన్నారు. చింతకాని మండలాన్ని పైలెట్ క్రింద ఎంపిక చేసి ముందస్తుగా చిత్తడి నేలలు గుర్తించి అక్కడ పర్యావరణ పరిరక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు. నీటి వనరుల్లో ఎఫ్.టి.ఎల్., బఫర్ జోన్ సమీపంలో తడి భూములను గుర్తిస్తున్నామని అన్నారు. చిత్తడి నేలల భూ స్వభావ మార్పు చేయరాదని, పరిశ్రమలు ఏర్పాటు చేయవద్దని, నిర్మాణ వ్యర్థాలు, ఇతర వ్యర్థాలు వేసేందుకు ఉపయోగించవద్దని, శుద్ధి చేయని వ్యర్థాలను విడిచి పెట్టడానికి వీలు లేదని అన్నారు.చిత్తడి నేలల్లో అనేక రకాల మొక్కలు, పక్షులు జంతువులు ఆవాసాలను ఏర్పర్చుకుంటాయని అన్నారు. తడి భూములలోకి కాల్వ సహజ ప్రవాహంలో మానవ జోక్యాన్ని గుర్తించాలని, తడి భూములను రక్షించేందుకు కఠినమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా చెరువు మ్యాప్, సరిహద్దులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి సిద్ధార్థ్ విక్రమ్ సింగ్, జిల్లా నీటిపారుదల శాఖ అధికారి వెంకట్రామ్, చింతకాని మండల తహసిల్దార్ రమాదేవి, ఎంపీడీవో రమాదేవి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



## జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గ ప్రసాద్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు

(మొదటి పేజీ తరువాయి...)
ప్రజా పాలనను ఆశీర్వదించిన జూబ్లీ హిల్స్ నియోజకవర్గ ప్రజలకు కృతజ్ఞతలు తెలిపినారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు,శాసనసభ మాజీ సభ్యులు కొండబాల కోటేశ్వరరావు,నగర కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగండ్ల దీపక్ చౌదరి, ఖమ్మం నియోజకవర్గ పి సి సి సభ్యులు పుచ్చకాయల వీరభద్రం, జిల్లా అనుబంధ సంఘ అధ్యక్షులు సయ్యద్ గౌస్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య,కార్పొరేటర్లు లకావత్ సైదులు నాయక్,తేజావత్ హుస్సేన్,చామకూరి వెంకటనారాయణ, కన్నం వైష్ణవిప్రసన్నకృష్ణ, నగర ఓబీసీ సెల్ అనుబంధ సంఘ అధ్యక్షులు బాణాల లక్ష్మణ్, భూక్యా సురేష్ నాయక్,ఫజల్, జిల్లా ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,కిలారి అనిల్ కుమార్, జెర్రిపోతుల అంజనీ కుమార్,దుర్గ,పాషా,పందు, చల్లా ప్రతిభారెడ్డి, సుకన్య, అన్నపూర్ణ,సమీరా,సుగుణ,ఉదయ్, బిక్షపతి రాథోడ్, శ్రీధర్,రజీ భాయ్, జహీర్, గద్దం వెంకటయ్య, తదితర నాయకులు పాల్గొన్నారు.



# స్నైడర్ ఎలక్ట్రిక్ కు 87 మంది యస్.బి.ఐ.టి. విద్యార్థుల ఎంపిక



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక ప్రముఖ అంతర్జాతీయ ఎలక్ట్రిక్ వాహన రంగ సంస్థ స్నైడర్ ఎలక్ట్రిక్ కు తమ కళాశాలకు చెందిన 87 మంది విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శుక్రవారం కళాశాల ఆవరణలో జరిగిన ప్రాంగణ నియామకాలలో విద్యార్థులనుద్దేశించి ప్రసంగిస్తూ పెరుగుతున్న ప్రమాణాల దృష్ట్యా వాహన రంగంలో రానున్న రోజులలో మరింత ఆదరణ ఉంది అని కృష్ణ తెలిపారు. అత్యంత వేగంగా విస్తరిస్తున్న రంగాలలో వాహన రంగం ముందుంటుందని గుర్తు చేశారు. కాగా స్నైడర్ ఎలక్ట్రిక్ 2025వ సంవత్సరానికి గాను ప్రపంచంలో అత్యంత స్థిరత్వం కలిగిన కంపెనీగా టైమ్ మ్యాగజైన్ లో మొదటి స్థానం సాధించిందని తెలిపారు. స్నైడర్ ఎలక్ట్రిక్ వంటి అంతర్జాతీయ సంస్థలలో తమ విద్యార్థులు ఎంపిక అవ్వడం హర్షించదగ్గ విషయం అని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా జి. ధాత్రి తెలిపారు. కేవలం సాఫ్ట్ వేర్ రంగంలోనే కాకుండా ఇతర కోర్ రంగాల వైపు కూడా యువత దృష్టి సారించాలని తద్వారా సమాజంలో సమతుల్యత పాటించగలమని తెలిపారు. గ్రాడ్యుయేట్ ఇంజనీర్ ఉద్యోగాలకు జరిగిన ఎంపికలలో 167 మంది ఈ.సి.ఈ. మరియు ఈ.ఈ.ఈ. విద్యార్థులు పాల్గొనగా 112 మంది రాత పరీక్షలలో ఎంపికై తదుపరి మౌఖిక పరీక్షకు అర్హత సాధించారని, తుది పరీక్షలో 87 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులకు ఇతర సదుపాలతో పాటు వార్షిక ఆధాయంగా 2.40 లక్షలు అందుకుంటారని తెలిపారు. సెల్ఫ్ డ్రైవింగ్ కార్స్. ఏ.ఐ. ఆధారిత ఎలక్ట్రికల్ రంగాలు ఆధునిక టెక్నాలజీని శాసిస్తున్నాయని, గడచిన దశాబ్దంలో జరిగిన మార్పులలో ఎలక్ట్రికల్ మరియు వాహన రంగాలు ప్రముఖంగా ఉంటాయని కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. వాహనాల తయారి, సోలార్ ప్యానల్స్, స్పేర్స్, బ్యాటరీలు అందించే స్నైడర్ ఎలక్ట్రిక్ వంటి సంస్థలు ప్రపంచ వ్యాప్తంగా విస్తరించి ఉన్నాయని, ఎంపికైన విద్యార్థులు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగించుకోవాలని ఆశించారు. ఉద్యోగాలు సాధించిన విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపికలు నిర్వహించిన స్వింగార్ ఎంటర్ప్రైజెస్ హెచ్.ఆర్ ఎగ్జిక్యూటివ్ కార్తీక్ అన్నామలై తో పాటు కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్, డా జె. రవీంద్రబాబు, టి.పి.ఒ.యన్. సవిత, కోఆర్డినేటర్ డా జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా ప్రభుత్వం మీద నమ్మకమే కాంగ్రెస్ పార్టీ గెలుపు

♦ రాష్ట్ర నాయకురాలు మంజుల,మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్.



**కారేపల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి :** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో, నవీన్ యాదవ్ గెలుపు అక్కడ కాంగ్రెస్ కార్యకర్తలు చేసిన కష్టం, ప్రచారం, తో పాటు ప్రజా ప్రభుత్వ సంక్షేమ పథకాలే గెలిపించాయని పగడాల మంజుల, తలారి చంద్ర ప్రకాష్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీతో విజయం సాధించిన సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలో బస్టాండ్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కడి ప్రజలు ప్రజా ప్రభుత్వం చేపడుతున్న ప్రజా సంక్షేమ పథకాలు ను నమ్మి, నవీన్ యాదవ్ కి అఖండ విజయాన్ని ఇచ్చారని, కాంగ్రెస్ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల, మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాష్, జిల్లా నాయకులు సురేందర్ మనియర్ ఇమ్మడి తిరుపతి రావు, భీముడు అన్నారు. ఈ సందర్భంగా ఘనంగా బాణా సంచాలు పేలుస్తూ, స్వీట్ లు పంచారు, ఈ కార్యక్రమం లో ఆత్మ డైరెక్టర్ లు రాజకుమార్, జగన్నదాం, నర్సయ్య,సొసైటీ డైరెక్టర్ లు హిరలాల్, ఐలయ్య, ఉపేందర్, మాజీ సర్పంచ్ భద్రు, మాజీ ఎంపీటీసీ లు రాంచందర్, వెంకటేశ్వర్లు,,కో ఆప్షన్ హనీఫ్, బాబు, టౌన్ ప్రెసిడెంట్ శ్రీనివాస్, సట్టు వీరభద్రం,సంతోష్, గాంధీ నాగేశ్వరావు, రవీందర్, వినోద్,శ్రీను, షఫీ, షేరు యాకుబ్ జానీ షబ్బీర్,తాజుద్దీన్, సక్కు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ శాఖ నూతన డివిజన్ డిఈ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు



**మధిర ప్రజా జ్యోతి :** విద్యుత్ శాఖ మధిర డివిజన్ కేంద్రంగా నూతనంగా ఏర్పడిన డివిజన్ కి డివిజనల్ ఇంజనీర్ గా బండి శ్రీనివాసరావు మధిర విద్యుత్ శాఖ కార్యాలయంలో శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాలను అనుసంధానిస్తూ నూతనంగా ఏర్పడిన మధిర డివిజన్ డిఈ గా బాధ్యతలు చేపట్టిన బండి శ్రీనివాసరావు ని మధిర సబ్ డివిజన్ ఏడీఈ అనురాధ గారు విద్యుత్ శాఖ సిబ్బందితో కలిసి ఘన స్వాగతం పలికారు. ఖమ్మం టౌన్ డిఈ రామారావు, వైరా సబ్ డివిజన్ ఏడీఈ కిరణ్, ముదిగొండ ఏడిఈ సత్యనారాయణ, బోనకల్ నూతన ఏడిఈ ఆనంద్ ప్రత్యేక అభినందనలు తెలిపారు ఈ ఆహ్వాన కార్యక్రమంలో మధిర, ఎర్రుపాలెం, బోనకల్, చింతకాని, ముదిగొండ మండలాల నుంచి వచ్చిన అధికారులు మరియు విద్యుత్ శాఖ వివిధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు ఆయనకు అభినందనలు తెలిపారు.

## సింగరేణి మండలం లో ఘనంగా బాలల దినోత్సవం



**కారేపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని పలు పాఠశాలలు, కళాశాలలో శుక్రవారం బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కస్తూర్బా గాంధీ, మైనార్టీ స్కూలు విద్యార్థులు మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ సెంటర్ నందు మానవహారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు స్వయం పాలన దినోత్సవం నిర్వహించుకున్నారు. అనంతరం పాఠశాలలలో పేరెంట్స్ మీటింగ్ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో విద్యాలయాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి,సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపించాయి డాక్టర్ మట్టా

♦ జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపుతో సంబరాలు



**సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ 24,729 మెజారిటీతో గెలుపొందారని సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా అత్యధిక మెజారిటీ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి పట్టణంలోని స్థానిక రింగ్ సెంటర్లో మిఠాయిలు పంచుకొని,కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు. డాక్టర్ మట్టా మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకా లు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వారు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే అత్యధిక మెజార్టీ ఇచ్చాయని అన్నారు. అన్ని పార్టీలు ఏకమైన కాంగ్రెస్ కి ఇంత భారీ మెజారిటీ రావడం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రుద్రాక్ష పెల్లి పంచాయతీలోని కొమ్ముగూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు పట్ల బాణసంచా కాల్చి మిఠాయిలు పంచుకొని ఆయనకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, తోట సుజలా రాణి,ఆంగోతు రామారావు, యూనిస్,మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్, కొప్పుల నరేందర్ రెడ్డి, దూదిపాళ్ల రాంబాబు, కాంగ్రెస్ నాయకులు, అభిమానులు విరివిగా పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం



**మధిర /బోనకల్ ప్రజా జ్యోతి :** జడ్పీహెచ్ఎస్ మోటమర్రి హైస్కూల్ బాలల దినోత్సవం ప్రధానోపాధ్యాయులు శివకుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులుగా వివిధ సబ్జెక్టులలో బోధించారు వారికి బహుమతులు అందించడం చాలా ఆనందంగా ఉందన్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ రకాలైన డాన్సులు మరియు ఆటపాటలతో అలరించారు ఈ కార్యక్రమానికి ఏ ఏ పీసీ చైర్మన్ నంద్రు సునీత గారు, పాఠశాల ఉపాధ్యాయులు లోవెల్ కుమార్, నారాయణ, గుత్తా శీను, కొమ్ము శీను, వీరన్న, బంగారయ్య, ఫిరోజ్, కోటేశ్వరరావు మొదలగువారు పాల్గొన్నారు.

## తుంబూరు కుటుంబానికి మట్టా పరామర్శ



**సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని నారాయణపురం గ్రామానికి చెందిన తుంబూరు ఉమామహేశ్వర్ రెడ్డి అనారోగ్యంతో ఇటీవల మృతి చెందినారు. విషయం తెలుసుకున్న రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ శుక్రవారం వారి స్వగృహానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. మృతికి గల కారణాలు తెలుసుకొని కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని తెలియజేశారు. సంతాపం వ్యక్తం చేసిన వారిలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, మండల, పట్టణ అధ్యక్షులు శివవేణు గాదే చెన్నారావు,కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, తుంబూరి కృష్ణారెడ్డి, యూనిస్,ఎన్ ఎస్ యు ఐ నాయకులు,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన స్పెషల్ ఆఫీసర్ చందన్ కుమార్



**కారేపల్లి, నవంబర్ 13, ప్రజా జ్యోతి:** ఖమ్మం జిల్లా కలెక్టర్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎవ్రీ చైల్డ్ రీడ్ (ECR) బలోపేతం చేయడం కోసం ప్రతి ఒక్క విద్యార్థి కూడా చదవగలగాలి అనే ఉద్దేశంతో ఈసీఆర్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సింగరేణి మండల పరిధిలోని కేజీబీవీ, సింగరేణి , మైనారిటీ గురుకుల పాఠశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని స్పెషలాఫీసర్ చందన్ కుమార్ పరిశీలించారు.. ఎవ్రీ చైల్డ్ రీడ్ కార్యక్రమం పై అదేవిధంగా మధ్యాహ్న భోజన పథకం అమలుపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యా శాఖ అధికారి డి జయరాజు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి పి. శ్రీనివాసరావు, స్ట్రాంగ్ టీచర్ లక్ష్మణ్, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## రాజుపాలెం సొసైటీలో జెండా ఆవిష్కరణ చేసిన చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** రాజుపాలెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘంలో 72 వ అఖిలభారత సహకార వారోత్సవాల సందర్భంగా సొసైటీ చైర్మన్ వెన్నపూస కృష్ణారెడ్డి జెండా ఆవిష్కరణ చేశారు ఈ కార్యక్రమంలో, రాజుపాలెం మాజీ సొసైటీ అధ్యక్షులు బొగ్గుల గోవర్ధన్ రెడ్డి ఎర్రుపాలెం మండల కెమిస్ట్రీ డ్రగ్గిస్ట్ అధ్యక్షులు కర్నాటి సుధాకర్ రెడ్డి డైరెక్టర్లు భూసుపల్లి వెంకట రెడ్డి కూడెల్లి నాగేశ్వరరావు కోగంటి నాగేశ్వరరావు , వెంకటాపురం పాలకేంద్రం అధ్యక్షులు వెన్నపూస వెంకట రెడ్డి రాజుపాలెం మాజీ సర్పంచ్ భూసుపల్లి వెంకటరెడ్డి , రాజుపాలెం సంఘ సెక్రటరీ సుఖ భోగి మోహన్ రావు గ, సంఘ సిబ్బంది కుంపటి శ్రీనివాసరావు గారు, నవీన్ పాల్గొన్నారు.

## త్రివేణి అంగరంగ వైభవంగా బాలల దినోత్సవం





**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** జాతీయ బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని త్రివేణి పాఠశాలలో నిర్వహించిన వేడుకలు విద్యార్థుల హర్షాతిరేకలతో అంబరాన్ని అంటాయి. ఈ కార్యక్రమంలో భాగంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో బాలల ఫ్యాన్సీ డ్రెస్సు అలాగే నృత్య ప్రదర్శనలు ఆద్యంతం రమణీయంగా సాగాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి మాట్లాడుతూ నేటి బాలలే భవిష్యత్తు భారత నిర్మాతలని, సర్వతో ముఖాభివృద్ధి జాతి అభివృద్ధి అని అందుకు త్రివేణి పాఠశాల ఎల్లప్పుడూ తన వంతుగా కృషి చేస్తుందని అన్నారు.ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ బాలల ఔన్నత్యం కోసం శ్రమించడానికి త్రివేణి ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటారని, ఆ మార్గంలోనే విద్య ప్రణాళిక రచించబడిందని అందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.అనంతరం విద్యార్థులకు స్వీట్ పంచి పెట్టి శుభాకాంక్షలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురలీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ వెల్ఫేర్ స్కూల్లో క్రీడా పోటీలు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** స్థానిక పాఠశాలల్లో క్రీడల పోటీలు విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యానికి తోడ్పడతాయని శ్రీకృష్ణప్రసాద్ మెమోరియల్ స్కూల్ చైర్పర్సన్ నిష్ఠశర్మ అన్నారు.శ్రీకృష్ణ ప్రసాద్ మెమోరియల్ పోలీస్ సంక్షేమ ఉన్నత పాఠశాలలో ఈరోజు నిర్వహించిన క్రీడా పోటీలను స్కూల్ చైర్ పర్సన్ ప్రారంభించారు.ఈ సందర్భంగా స్కూల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ ఈ పోటీలు విద్యార్థులలో ప్రతిభను వెలికితీయడానికి, శిక్షణ ఇవ్వడానికి మరియు వివిధ స్థాయిలలో (జోనల్, జిల్లా, రాష్ట్ర) వారికి అవకాశం కల్పించడానికి దోహదం చేస్తాయని పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏ ఆర్ అడిషనల్ డీసీపీ కుమారస్వామి, ఏ ఆర్ ఏసీపీ నర్సయ్య, ఆర్ ఐ కామరాజు, స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీనివాసరాజు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంఖుస్థాపనలు

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**రఘునాథపాలెం ప్రజా జ్యోతి:** రఘునాథపాలెం మండలంలో పర్యటించి శుక్రవారం పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు శంఖుస్థాపనలు చేశారు. మంత్రి ఈ సందర్భంగా మండలంలోని ఈర్లపూడి గ్రామం ఎస్సి కాలనీలో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు, పంగిడి గ్రామం ఎస్సి కాలనీలో 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత సిసి రోడ్డు నిర్మాణ పనులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి, గ్రామస్థులతో గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యుత్ సమస్యలపై ఆరా తీశారు. ఇండ్లపై వెళుతున్న విద్యుత్ తీగల తరలింపు పై కార్యాచరణ చేయాలన్నారు. నియోజకవర్గ పరిధిలో ఇంకనూ ఎన్ని ఎక్స్టెన్షన్ స్తంభాలు అవసరముంది నివేదిక సమర్పించాలన్నారు. ఆర్ఓఎఫ్ఆర్ పట్టాలు ఉన్న రైతులకు ప్రభుత్వ ఫలాలు అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారంపై అధికారులు దృష్టి పెట్టాలన్నారు. ఈ కార్యక్రమాల్లో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా వ్యవసాయ అధికారి జి. పుల్లయ్య, జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా ఉద్యానవన అధికారి మధుసూదన్, ఆర్ అండ్ బి ఎస్ఇ యాకుబ్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, మిషన్ భగీరథ ఇఇ పుష్పలత, డివిజనల్ పంచాయతీ అధికారి రాంబాబు, పంచాయతీరాజ్ ఇఇ మహేష్ బాబు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు పాల్గొన్న డాక్టర్ మాట్టా

- ఎల్ఈడి టీవీలు,కుర్చీలు పాఠశాలలకు అందజేసిన మట్టా



**సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):** బాలల దినోత్సవం వేడుకలలో భాగంగా సీనియర్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ మండల పరిధిలోని రుద్రాక్ష పల్లి పంచాయతీ లో గల తోగూడెం, బాసారం, కొమ్ముగూడెం, ప్రభుత్వం పాఠశాల లు,అంగన్వాడి సెంటర్లలో గిరిజన విద్యార్థిని విద్యార్థులకు రెండు ఎల్ఈడి టీవీల, కుర్చీలు, టీచర్లకు,కుర్చీలు,కిడ్స్ కుర్చీలు,చాపలు, ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాచా నెహ్రూ జయంతి సందర్భంగా బాలల దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని, వారి చేసిన పోరాటాలు విద్యార్థులకు తెలియ చెప్పాలని, విద్యార్థులకు అండగా ఉంటానని వారికి కావలసిన, అవసరమైన పాఠశాలకు ఉపయోగపడే వాటిని ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున అందజేశానని తెలియజేశారు. అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి అందించే పథకాలతో పాటు,ఆశా స్వచ్ఛంద సంస్థ తరఫున కూడా తమ వంతు సహాయ సహకారాన్ని అందిస్తామని అన్నారు. విద్యార్థులు ఈ లాంటి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్ తరాలకు ఉజ్వల భవిష్యత్తు నేర్చుకోవాలని తెలియజేశారు. అనంతరం విద్యార్థులకు ఏర్పాటుచేసిన మధ్యాహ్నం భోజనాన్ని వారితో కూర్చుని సహా పంచి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రాజేశ్వరరావు, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, కమల్ పాషా, గొర్లమారి రామ్మోహన్ రెడ్డి, యూనిస్, దొడ్డా శ్రీను, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## సమిష్టి కృషితో బిఆర్ఎస్ కుట్రను భగ్నం చేసాం

- అభివృద్ధి,సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ మెజారిటీ
- విలేఖరుల సమావేశంలో డాక్టర్ దయానంద్



**సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):** సమిష్టి కృషితోనే బి ఆర్ ఎస్ కుట్రను భగ్నం చేసామని సీనియర్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ అన్నారు. శుక్రవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశాన్ని ఆయన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క,రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లు ప్రజలకు అందిస్తున్న ప్రజా పాలన,అభివృద్ధి,సంక్షేమ పథకాలు నిరుపేద ప్రజలకు మెండుగా అందుతున్నాయని. వాటి వల్లనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో నవీన్ యాదవ్ అత్యధిక మెజారిటీ 24,729 తో గెలుపొందారని ఆనందం వ్యక్తం చేశారు. అందరం కలిసి గెలుపే ముఖ్యంగా ప్రణాళిక ఏర్పరచుకొని, ప్రజల్లోకి సంక్షేమ పథకాలు, కరపత్రాలు అన్ని విధాల కాంగ్రెస్ అమలు చేస్తున్న పథకాలను వివరించామని, వాటి వల్లనే నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీ వచ్చిందని ఆనందం వ్యక్తం చేశారు. కొన్ని,కొన్ని చోట్ల బి ఆర్ ఎస్ నాయకులు బెదిరింపులకు పాల్పడినా మేము తగ్గలేదని, ఓటుతో సమాధానం చెప్పే విధంగా ప్రచారం కొనసాగించామని తెలియజేశారు. ఇంత మెజారిటీ ఇచ్చిన జూబ్లీహిల్స్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమా ఆనంద్ బాబు, గాదె చెన్నారావు, కమల్ పాషా, యూనిస్, మట్టా చెన్నారావు,మానుకోట ప్రసాద్,గొర్లమారి రామ్మోహన్ రెడ్డి,శివ వేణు, కొప్పుల నరేందర్ రెడ్డి, రామారావు, షరీఫ్,కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయోత్సవ సంబరాలు

- అభివృద్ధి,సంక్షేమ పథకాలే నవీన్ యాదవ్ ను గెలిపించాయి
- జూబ్లీహిల్స్ కాంగ్రెస్ గెలుపుతో ఏదులాపురం మున్సిపాలిటీలో సంబరాలు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలే జూబ్లీహిల్స్ ఉప కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ కు అత్యధిక మెజారిటీతో గెలుపొందారని ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా అత్యధిక మెజారిటీ రావడంతో కాంగ్రెస్ శ్రేణులు అందరూ కలిసి వరంగల్ క్రాస్ రోడ్ సెంటర్లో బాణాసంచాలు కాల్చి,మిఠాయిలు పంచుకొని,కేక్ కట్ చేసి ఒకరికొకరు పంచుకొని నవీన్ యాదవ్ కు అభినందనలు తెలియజేశారు. సీనియర్ నాయకులు ఒకరు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన ఏర్పడిన రెండు సంవత్సరాల కాలంలోనే నిరుపేదలకు ఎన్నో సంక్షేమ పథకాలు అందించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి వారు అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలే అత్యధిక మెజార్టీ ఇచ్చాయని అన్నారు. అన్ని పార్టీలు ఏకమైన కాంగ్రెస్ కి ఇంత భారీ మెజారిటీ రావడం ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, ఎదులాపురం మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు మరియు కాంగ్రెస్ అభిమానులు పాల్గొన్నారు.

# ఫలించిన మట్టా వ్యూహం...







- 24,729 మెజారిటీ నవీన్ యాదవ్ గెలుపు
- కనివిని ఎరుగని రీతిలో ఎన్నికల ప్రచారం
- 5 బూత్ లు 45 వేల ఓటర్లు కలిసిన ఎమ్మెల్యే టీం
- 14 రోజులు ముమ్మర ప్రచారం.. అభివృద్ధి,సంక్షేమ పథకాలు గెలుపుకు పునాదులు

**సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా వెంగళరావు నగర్ ఇంచార్జ్ అయిన సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ దంపతులు కాంగ్రెస్ అభ్యర్థి అయిన నవీన్ యాదవ్ గెలుపు కోసం విశేష కృషి చేసి, ఆయన గెలుపులో సూత్రధారిగా నిలబెట్టిన సత్తుపల్లి శాసన సభ్యురాలు ఘనత ఆ దంపతులకే దక్కింది అనటానికి ఆదర్శప్రాయంగా ఉంది.సత్తుపల్లి శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా దంపతులు 30 మంది కాంగ్రెస్ సభ్యులతో కలిసి, గత నెల 27 తారీకు నుండి ఎన్నికల ప్రచారం ముగిసే అంతవరకు సుమారు 45 వేల మంది ఓటర్లు కలిసి, కరపత్రాలను ఆవిష్కరించి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి,సంక్షేమ పథకాలు వివరిస్తూ, ఓటర్ నుండి ఓటర్ కు, షాప్ టు షాప్, గల్లీ లీడర్లు సైతం సమైక్యం చేసి,కాంగ్రెస్ పథకాలు గురించి వివరిస్తూ, 14 రోజులు రాత్రి పగలు తేడా తెలియకుండా, గెలుపే ముఖ్యం అనే పంతం తోటి ఇంటికి సైతం తాళం వేసి ముమ్మర ప్రచారం సాగించారు. ఎలక్షన్ ఈనెల 11న ముగించగా ఆయన 24,729 వేల ఓట్లు మెజారిటీతో విజయం రావడంతో నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు హైదరాబాద్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు వారి కృషిని చూసి మెచ్చుకున్నారు. గెలుపే ధ్యేయంగా పనిచేశారని, మధ్య,మధ్యలో సీనియర్ నాయకులు మంత్రులు తుమ్మలతో భేటీ అయి విషయాలను వారితో చర్చించుకుంటూ, సమస్య ఉన్న చోట సీనియర్లకు తెలియజేస్తూ అటు ఓటర్, ఇటు సీనియర్ నాయకులకు వారిదిగా పని చేస్తూ విజయం వైపు నడిపించిన వారు తీరు రాష్ట్ర మొత్తం వారి ప్రచారం చక్కర్ల కొడుతుంది. ఎలక్షన్ ప్రచారం ప్రారంభమైన దగ్గర్నుంచి ముగిసే అంతవరకు మంచి మెజార్టీ ఇవ్వాలని ఉద్దేశంతో వారు పడిన కష్టం రాష్ట్రానికే ఆదర్శంగా ఉంది. ఇన్చార్జి బాధ్యతలు తీసుకున్న రోజు నుండి ఎంతో ప్రచారం చేసి ఎన్నికల వేడిని పెంపొందించారు. గతంతో పోల్చుకుంటే జూబ్లీహిల్స్ వెంగల్ రావు నగర్ లో గత ఎన్నికల ప్రచారం ఎవరు ఇంత ముమ్మరంగా ప్రచారం చేయలేదని, ఆయన మంచితనం ఆయన మాట్లాడే విధానంలో ఎంతోమంది ఓటర్లు ఆయన వైపు ఓటు వేయటానికి మొగ్గు చూపారు. ఆయన ప్రచారం గెలుపునకు శ్రీకారం చుట్టిందని అనటానికి నిదర్శనం అత్యంత మెజారిటీ ఏ కారణం. శాసనసభ్యులు కూడా దళితులతోటి, బీసీ నాయకులు తో,డ్వాక్రా మహిళలతో సపరేట్ గా మీటింగులు ఏర్పాటు చేసి కాంగ్రెస్ పథకాలను ప్రతి ఒక్కరి గుండెల్లోకి తీసుకొని వెళ్లి,గెలుపునకు శ్రీకారం చుట్టారు. భర్త ఒక వైపు, భార్య మరోవైపు విభజించుకొని ప్రచారానికి ఇబ్బంది లేకుండా, వెంగల్ రావు నగర్ పూర్తి కవర్ అయ్యేవిధంగా ప్రచారం చేశారు. ఉదయం ప్రచారం ప్రారంభించి,సాయంత్రం ఏక్కడ ఇబ్బంది ఉన్నది అనే విషయాలపై చర్చించి వాటిని సీనియర్ నాయకులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించటంలో ఉత్తమ పాత్ర పోషించారని, సుమారు 300 కిలోమీటర్ల దూరం నుంచి వెళ్లి ప్రచారం చేయడంతో,ఇంత మెజారిటీ రావటం నవీన్ యాదవ్ చేసుకున్న పుణ్యమే అని, వారి ప్రచార పునాది ఆయన గెలుపుకి నాంది గా నిలిచింది. ఇంతగా ప్రచారం చేసి ఆయన గెలుపుకు కృషి చేసిన సత్తుపల్లి ఎమ్మెల్యే దంపతులను జూబ్లీహిల్స్ వెంగళరావు నగర్ డివిజన్ ప్రజలు అభినందనలతో ముంచేత్తుచున్నారు.

## బ్రిలియంట్ స్కూల్‌లో ఘనంగా చిల్డ్రెన్స్ డే వేడుకలు




**కారేపల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి:** శుక్రవారం బాలల దినోత్సవం సందర్భంగా సింగరేణి మండల కేంద్రంలో గల బ్రిలియంట్ స్కూల్ నందు పాఠశాల ప్రధానోపాధ్యాయులు మల్లెల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పిల్లలు డాక్టర్, పోలీస్, లాయర్, నెహ్రూ వేషధారణలలో విచ్చేసి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. పండిట్ జవహర్లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయనకి పిల్లలపై ఉన్న ప్రేమ, ఆశయాలను పిల్లలకు ఉపాధ్యాయులు వివరించారు. ప్రధాన ఉపాధ్యాయులు మల్లెల నాగేశ్వరరావు మాట్లాడుతూ, నేటి పిల్లలే రేపటి దేశ భవిష్యత్తుకు మంచి లక్ష్యాలు ఎంచుకొని పట్టుదలతో ముందుకు సాగాలి అని విద్యార్థులను ప్రోత్సహించారు. బాలల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు టీచర్లలా వ్యవహరించి, క్లాస్‌లను ఎంతో అద్భుతంగా నిర్వహించారు. చిన్నారులు బాధ్యతలు తీసుకుని, టీచర్‌గా పాత్ర పోషించడం అందరికీ ప్రత్యేక అనుభూతి కలిగించింది. స్కూల్లో నిర్వహించినసాంస్కృతిక కార్యక్రమాల్లో పిల్లలు డ్యాన్సులు, గేమ్స్‌తో సందడి చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విజిమోన్, షైనీ, ఇందిర, నరేష్, సరోజ, జ్యోతి, ఉమా రాణి, ముంతాజ్, మౌనిక, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు హాజరయ్యారు.

## ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ 72వ అఖిల భారత సహకారం వార్షికోత్సవ

- చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి:** స్థానిక ఉమ్మడి ఖమ్మం జిల్లా కేంద్ర సహకార బ్యాంకు ప్రధాన కార్యాలయం నందు 72 వ అఖిల భారత సహకార వారోత్సవాలు,బ్యాంకు చైర్మన్ దొండపాటి వెంకటేశ్వర రావు జెండా ఆవిష్కరణ చేసి ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భం గా బ్యాంకు ఉద్యోగులు అందరూ సహకార బలోపేతం కు,బ్యాంకు అభివృద్ధి కి కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమం నందు కాకతీయ సహకార శిక్షణ కేంద్రం వరంగల్ వైస్ ప్రిన్సిపాల్ రాజయ్య,ఖమ్మం జిల్లా కేంద్ర సహకార అధికారి గంగాధర్, బ్యాంకు సీఈఓ వెంకట ఆదిత్య,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహకార అధికారి శ్రీనివాస రావు,బ్యాంకు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా సహకార వారోత్సవాలు



**కారేపల్లి, నవంబర్ 14, ప్రజా జ్యోతి :** కారేపల్లి విశాల సహకార పరపతి సంఘం రైతు ఉత్పత్తిదారుల సంస్థగా సేవలు అందించనుందని కారేపల్లి సోసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాసరావు అన్నారు. సహకార వారోత్సవాల ప్రారంభం సందర్భంగా శుక్రవారం సోసైటీ కార్యాలయంలో సహకార జెండాను ఎగరవేశారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో 311 సహకార సంఘాలను రైతు ఉత్పత్తిదారుల సంస్థ(ఎఫ్‌పీవో) గా కేంద్రప్రభుత్వం గుర్తించిందన్నారు. ఖమ్మం జిల్లాలో గుర్తించిన నాల్గు సంఘాలలో కారేపల్లి సోసైటీ ఒకటి అని అన్నారు. ఎఫ్‌పీవో కు కేంద్ర ప్రభుత్వం గ్రాంట్లు మంజూరు చేస్తుందన్నారు. ఎఫ్‌పీవోలో రూ.రెండు వేలు సభ్యత్వం ఉంటుందని 750 మంది సభ్యులను చేర్చుకోవచ్చన్నారు. దీనికి కేంద్రప్రభుత్వం రూ.15 లక్షల గ్రాంటు ఇస్తుందన్నారు. ఎఫ్‌పీవో ద్వారా చేయబోయే వ్యాపారాలకురూ.రెండు కోట్ల వరకు రుణసౌకర్యం ఉంటుందని తెలిపారు. ఎఫ్‌పీవో ద్వారా రైతుల అభివృద్ధికి వివిధ వ్యాపారాలు, పరికరాల కొనుగోలు చేయవచ్చన్నారు. ప్రతి ఏడాది లాభాలకు అనుగుణంగా డివిడెంట్ ఇవ్వటం జరుగుతుందని తెలిపారు. సోసైటీలు మల్టీపర్పస్ సోసైటీలుగా మార్చి వాటిద్వారా రైతులకు మరిన్ని సౌకర్యాలుకల్పించటం ప్రభుత్వం ఉద్దేశమన్నారు. రైతులు ఏవరైన ఎప్‌పీవో చేరవచ్చన్నారు. ఈకార్యక్రమంలో సోసైటీ ఉపాధ్యక్షులు దారావత్ మంగీలాల్, డైరక్టర్లు అడ్డగోడ ఐలయ్య, బానోత్ హీరాలాల్, మర్సకట్లరోషయ్య, దేగల ఉపేందర్, కార్యదర్శి బోల్లు హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.

## క్రాంతి కళాశాలలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు




**తల్లాడ(వైరా), నంబర్ 14 (ప్రజా జ్యోతి ):** వైరా ఠాగూర్ విద్యా సంస్థలైన క్రాంతి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో బాలలదినోత్సవం సందర్భంగా విద్యాసంస్థల కరస్పాండెంట్ సంక్రాంతి రవికుమార్ చైర్మన్ వాసిరెడ్డి సునీత,పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి స్వతంత్ర భారతదేశానికి మొట్టమొదటి ప్రధాని పండిట్ జవహర్లాల్ నెహ్రూ అని, అనేక పుస్తకాలు రచించిన మహనీయుడని, దేశంలో అనేక సంస్కరణలు ప్రవేశపెట్టిన గొప్ప పరిపాలన దక్షుడని, వారికి బాలలు అంటే అమితమైన ప్రేమ కనుక వారి జన్మదిన పురస్కరించుకొని దేశంలో బాలల దినోత్సవం జరుపుకుంటారని, వారి స్ఫూర్తితో విద్యార్థులు పటిష్టమైనటువంటి భవిష్యత్తుని నిర్మించుకోవాలని ఆ విధంగా దేశ సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల డైరెక్టర్ సంక్రాంతి సంయోగిత, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ లింగారావు, మజీద్, వేణు, నాగలక్ష్మి చైతన్య, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్లతో పేదల సొంతింటి కల నెరవేరింది:పగడాల మంజుల



**కారేపల్లి,నవంబర్ 14, ప్రజా జ్యోతి :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సొంత జాగా ఉండి ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేసి సొంతింటి కలను నెరవేరుస్తుందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పగడాల మంజుల అన్నారు. సింగరేణి మండల పరిధిలోని మాణిక్యారం గ్రామంలో కొత్తూరి రాధ పేరుతో మంజూరైన ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులకు శుక్రవారం ముగ్గు పోసి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా పగడాల మంజుల మాట్లాడుతూ మండల వ్యాప్తంగా తొలి విడుతలో 700 ఇందిరమ్మ ఇండ్లు మంజూరైనట్లు పేర్కొన్నారు. అర్హత కలిగిన ప్రతి పేదవారిని గుర్తించి ఇందిరమ్మ గ్రామ కమిటీల ద్వారా లబ్ధిదారులను ఎంపిక చేసినట్లు చెప్పారు. ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు త్వరితగతిన నిర్మాణాలు పూర్తి చేసి బిల్లులు పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక కమిటీ సభ్యులు ఈదర చలపతిరావు, చాగంటి వెంకటేశ్వర్లు,భూక్యా వాచ్య,మాజీ సొసైటీ చైర్మన్ ఈసాల నాగేశ్వరావు,గ్రామ పెద్దగ్రామ పెద్ద సూర సుబ్బారావు,సొసైటీ డైరెక్టర్ కొత్తూరి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాలల దినోత్సవం







**తల్లాడ, నవంబర్ 14 (ప్రజా జ్యోతి న్యూస్):** తల్లాడ బాల భారతి విద్యాలయంలో బాలల దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కే ఎస్ ఎం విద్యాసంస్థల కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ పండిట్ జవహర్ లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. అనంతరం చిన్నారుల చేత సాంస్కృతక కార్యక్రమాలు నిర్వహించారు. చిన్నారులు పండ్లు ,వృత్తులు, దేవుళ్ళు, సామాజిక మాధ్యమాలు మొదలైన విచిత్ర వేషధారణతో చూపరులను ఆకట్టుకున్నారు. విద్యార్థులు నృత్య ప్రదర్శనలు, గల్పికలను ప్రదర్శించారు. అందులో భాగంగా విద్యార్థుల చరవాణిని వాడకం వల్ల కలిగే అనర్థాలను వివరిస్తూ తెలిపిన గల్పిక ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పిల్లలకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ పిల్లలు సృజనాత్మకతను కలిగి ఉండాలని ప్రబోధించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కోటగిరి శ్రావణి గారు, ప్రిన్సిపల్ తాళ్లూరి రామారావు, తల్లి దండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పీఠానికి గ్రైండర్ వితరణ



**కారేపల్లి, నవంబర్ 14,ప్రజా జ్యోతి:** సింగరేణి మండల కేంద్రం కారేపల్లి లో గంగమ్మ తల్లి ఆలయం పక్కన నిర్మించిన సింగరేణి కమ్యూనిటీ హాల్లో ఏర్పాటు చేసిన కారేపల్లి అయ్యప్ప భక్త బృందం పీఠానికి శుక్రవారం గ్రైండర్ను వితరణగా అందించారు. దాతలు ఓరుగంటి రంగనాథ్ వనిత, ఇల్లందుల బాలాజీ మాధవి, మురారి శెట్టి సత్యనారాయణ చంద్రకళల దంపతులు రూ. 8 వేలు వెచ్చించి కొనుగోలు చేశారు. అనంతరం రంగనాథ్ దంపతులు అయ్యప్ప మాలదారులకు అన్నప్రసాద కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పీఠం గురు స్వాములు పాలిక సారయ్య, గుగులోతు రాందాస్, కేతుమల్ల శ్రీనివాస్, సంగు సాయి, పాలిక శ్రీనివాస్, దంతాల వెంకటేశ్వర్లు, కనక వరప్రసాద్, పాలిక రమేష్, కట్టా రమేష్, ముక్క వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఉన్నత పాఠశాలలో బాలల దినోత్సవం

- ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి



**తిరుమలాయపాలెం, నవంబర్ 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం ఉన్నత పాఠశాలలో కన్నుల పండుగల భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకల సందర్భంగా నవంబర్ 14 బాలల దినోత్సవం వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు ప్రధానోపాధ్యాయురాలు విజయ్ కుమారి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాశాఖ అకాడమిక్ మానిటరింగ్ అధికారి పెసర ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. బాలల దినోత్సవ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలో జీవించి అన్ని తరగతులు బోధించి ఉపాధ్యాయులను అలరించారు తర్వాత ఆటపాటలతో గడుపుతూ నృత్యాలతో ఆనందంగా ఈ వేడుకలను సెలబ్రేట్ చేసుకున్నారు. విజేతలైన విద్యార్థినీ, విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు శారీరక, మానసిక, భావోద్వేగ, అభివృద్ధితోపాటు నిర్ణీత సబ్జెక్ట్ లలో అభ్యస ఫలితాలను సాధించాలని, భవిష్యత్తులో గొప్ప స్థానాన్ని పొందాలంటే విద్య ప్రామాణికమని, విద్య యొక్క విశిష్టతను, ఆవశ్యకతను విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## మొక్కజొన్న విత్తన కంపెనీల నుండి అగ్రిమెంట్ పొందాలి

- ఏ డి ఏ సతీష్...



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** విత్తన మొక్కజొన్నసాగు చేసే (యాసంగి ) రైతులు ఆయా కంపెనీల నుండి తప్పకుండా అగ్రిమెంట్ పొందాలని వ్యవసాయ సహాయ సంచాలకులు సతీష్, ఏవో, ఉమా నగేష్ తెలిపారు. ఖమ్మం రూరల్ మండల పరిధిలోని అరెకోడు తండా గ్రామంలో మొక్కజొన్న సీడ్ సాగు చేసే రైతులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. కంపెనీ ప్రతినిధుల నుండి అగ్రిమెంట్ ఉన్న యెడల రైతులకు భరోసా ఉంటుందని తెలియజేసినారు. నాటు మొక్కజొన్న, సీడ్ మొక్కజొన్న సాగు చేసే రైతులు, ఆయా కంపెనీ నుండి తప్పకుండా రసీదు పొందాలని ఏ డి ఏ సతీష్ ,ఏవో, ఉమా నగేష్ తెలిపారు. తదుపరి జాతీయ ఆహార భద్రత మరియు పోషకాహార మిషన్ లో భాగంగా సరఫరా చేయబడిన జీవ శిలీంద్రనశనులైన ట్రైకోడెర్మ విరిడే ను రైతులకు సబ్సిడీ పై అందజేయడం జరిగినది. వ్యవసాయ విస్తీర్ణ అధికారి, వంశీ,రైతులు పాల్గొన్నారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో గెలుపు సంబరాలు



**ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో గెలుపు పట్ల హర్షం వ్యక్తం చేసిన ముదిగొండ మండల వల్లభి కాంగ్రెస్ నాయకులు జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ గెలుపు పట్ల కాంగ్రెస్ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ బాణాసంచా కాల్చి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గ్రామ శాఖ అధ్యక్షులు ఏలూరి భాస్కర్ సీనియర్ నాయకులు బిచ్చాల బిక్షం మాట్లాడుతూ ఉపఎన్నికలో గెలుపు వల్ల ప్రజా ప్రభుత్వాన్ని ప్రజలు మద్దతు తెలుపుతున్నట్లు అర్థమైనట్లు అని పేర్కొన్నారు. రేవంత్ రెడ్డి భట్టి విక్రమార్క నేతృత్వం లోని ప్రజా ప్రభుత్వం ప్రజల ఆకాంక్షలు అవసరాలు తీరుస్తుంది అని అన్నారు. జూబ్లీహిల్స్ గెలుపు పార్టీలో ప్రభుత్వంలో నూతన ఉత్తేజం నింపుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బిచ్చాల అన్వేష్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు బిచ్చాల వెంకటేశ్వర్లు కోడారి వెంకటేశ్వర్లు ఆత్మ కమిటీ డైరెక్టర్ షేక్ గుడ్ సాహెబ్, sc సెల్ అధ్యక్షులు చేకూరి రామారావు, కొత్తపల్లి కృష్ణ సురపల్లి భాస్కర్ కొండ రాంబాబు చేకూరి బిక్షం,బిచ్చాల శ్రీనివాసరావు,ఏసు హనుమంత రావు, కోటి, యువజన కాంగ్రెస్ నాయకులు దరిపల్లి వెంకటేష్,పరికపల్లి వినోద్ , సురపల్లి వీర బాబు , యడపల్లి హరీష్,రాకేష్ , బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

## మాదిరిపురం సిఎస్ఐ ట్రస్ట్ భూముల ఆక్రమణదారులపై పోరాటం తప్పదు

- న్యూడెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు ఆవునూరి మధు



**తిరుమలాయపాలెం, నవంబర్ 14, ప్రజా జ్యోతి :** డోర్నకల్ అధ్యక్ష మండలం పరిధిలో ఉన్న మాదిరిపురం ట్రస్ట్ భూములను కొందరు ఆక్రమణదారులు ఆక్రమించుకోవడం అన్యాయమని సిఎస్ఐ ట్రస్ట్ భూములు ట్రస్ట్ కే చెందాలని ఆ ట్రస్టు ద్వారా ఎంతోమంది నిరుపేదలు తమ పిల్లలను ఉన్నత విద్యను చదివించేందుకు పాటుపడుతుంటే ఆక్రమణదారులు భూములను ఆక్రమిస్తే సహించేది లేదని న్యూ డెమోక్రసీ కేంద్ర కమిటీ సభ్యులు రాష్ట్ర కార్యవర్గ కార్యదర్శి సభ్యులు ఆవునూరి మధు అన్నారు. మహ్మదాపురం గ్రామపంచాయతీ పరిధిలోని సర్వేనెంబర్ 141, 142, 143, ఆరు ఎకరాల రెండు కుంటల వ్యవసాయ భూమిని ప్లాట్లుగా చిత్రీకరించి నాలా ధ్రువపత్రాలు సృష్టించి డోర్నకల్ బిషప్ నో అబ్జెక్షన్ సర్టిఫికేట్ ఫోర్జరీ చేసి కూసుమంచి రిజిస్ట్రేషన్ కార్యాలయంలో జతపరిచి అధికారులను తప్పుదోవ పట్టించి అట్టి భూములు 50 ప్లాట్లను చిత్రీకరించి విక్రయించేందుకు మరిపెడ మండలం గాలివారిగూడెం గ్రామానికి చెందిన నా రెడ్డి దామోదర్ రెడ్డి అనే వ్యక్తి ప్రయత్నిస్తున్నాడని సీఎస్ఐ ట్రస్ట్ సంఘ కాపరులు అదే స్థలంలో నిరాహార దీక్షకు దిగగా సమాచారాన్ని అందుకున్న న్యూ డెమోక్రసీ మండల కమిటీ రాష్ట్ర కమిటీకి తెలియజేయగా ఆయన వెంటనే స్పందించి వారికి సంఘీభావం తెలిపి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికైనా అట్టి ఆక్రమణదారులు ఆ భూముల్ని విడిచి ట్రస్ట్ కు అప్పగిస్తే మొదటి క్షమాపణగా వదులుతామని లేని యెడల భవిష్యత్తు పోరాటాలకు సిద్ధమవుతామని వారికి భరోసా ఇచ్చినట్లు ట్రస్ట్ సంఘ కాపరులు తెలిపారు. ఈ కార్యక్రమం లో సిపిఐ ఎమ్మెల్సీ జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, సిపిఎంఎల్ నీటిమట్టసి, మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, గొర్రెపాటి వీరస్వామి, సి ఎస్ ఐ పాస్ట్రేట్ సెక్రటరీ దార వెంకటరత్నం, బెస్త సంజీవరావు, ఇర్రి కళ్యాణ్ బెల్లం కిషోర్, దాసరి శ్రీనివాస్, దామల్ల దావీదు, పప్పుల మల్లేశం, జనక రమేష్, కొండ ఉపేందర్, పట్ల నాగమణి, పట్ల మణెమ్మ, ఎం మరియమ్మ, జనక రమ్య, గండమల్ల లక్ష్మి, పట్ల అరుణ, పట్ల హరిత, బల్లెం సారిక, పి స్వాతి, దివ్యవాణి, తదితరులు పాల్గొన్నారు.

## హమాలి వర్కర్లకు లైసెన్సులు అందజేసిన మధిర ఏఎంసీ చైర్మన్ బండారు నరసింహారావు



**మధిర ప్రజా జ్యోతి :** మధిర మార్కెట్ కార్యాలయం నందు మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావు చేతులమీదుగా సుమారు 23 మంది హమాలీలకు హమాలీ లైసెన్స్ లు ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ హమాలీలు రైతులతో స్నేహ బంధం కొనసాగిస్తూ ఒకరినొకరు గౌరవించుకోవాలని అందరితో సామరస్యంగా హుందాగా నడుచుకోవాలని ఏవైనా సమస్యలు ఉంటే సానుకూలంగా పరిష్కరించుకోవాలని అని ఆయన అన్నారు ఆయనతోపాటు మార్కెట్ సెక్రెటరీ కే చంద్రశేఖర్ ఉన్నారు.

## జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ విజయం, జల్లేపల్లిలో సంబరాలు



**తిరుమలాయపాలెం, నవంబర్ 14, ప్రజా జ్యోతి :** తిరుమలాయపాలెం మండల పరిధిలోని జల్లెపల్లి గ్రామంలో శుక్రవారం నాడు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈనెల 11న జూబ్లీహిల్స్ ఉపఎన్నిక జరుగగా నవంబర్ 14 శుక్రవారం నాడు ఫలితాలు వెలువరించారు. రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ సుమారు 25 వేల పైచిలుకు భారి మెజార్టీతో గెలుపొందిన సందర్భంగా జల్లేపల్లి గ్రామములో కాంగ్రెస్ నాయకులు, పోట్ల కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకు కట్ చేసి, స్వీట్లు పంచి, బాణాసంచా, టపాసులు కాలుస్తూ, కుంకుమలు, రంగులు పూసుకుని, డాన్సులు చేస్తూ కాంగ్రెస్ కార్యకర్తలు అమితానందంతో నవీన్ యాదవ్ అన్నకు శుభాకాంక్షలు తెలుపుకుంటూ సంబరాలు జరుపుకున్నారు. రేవంత్ రెడ్డి నాయకత్వం వర్ధిల్లాలి, కాంగ్రెస్ పార్టీ జిందాబాద్, పొంగులేటి నాయకత్వం వర్ధిల్లాలి నినాదాలు చేస్తూ, గ్రామపుర వీధులలో ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తురక వేణు, భానోత్ వెంకన్న, చిప్పరపల్లి రమేష్, తేజావత్ ఉప్పయ్య, వీరన్న, ఎలక నరసయ్య, రవి, వెంకటేశ్వర్లు, లచ్చయ్య, ఉన్నం వెంకయ్య, రామారావు, నరేష్ ,యుగంధర్, రాములు పాల్గొన్నారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్ష సామాగ్రి, ఇంగ్లీష్ డిక్షనరీ పంపిణీ

**ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి ):** ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం సందర్భంగా న్యూ లక్ష్మీపురం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్, పెన్స్ మరియు ఇంగ్లీష్ డిక్షనరీ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్యాడ్స్ మరియు పెన్స్,ఇంగ్లీష్ డిక్షనరీ ఇచ్చిన గ్రామ కాంగ్రెస్ నాయకులకు విద్యార్థులు,టీచర్స్ ధన్యవాదాలు తెలియచేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి రమణయ్య,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ మల్ల లక్ష్మీ, మాజీ సర్పంచ్ వాకదాని కన్నయ్య, గ్రామ పెద్దలు చెరుకూరి వెంకట్రామయ్య,చెరుకూరి జనార్దనరావు,కొట్టే శ్రీనివాస రావు,ఖాసీం బాబు, ఊరుకొండ రాజు, పెద్దపొంగు బాబు, బట్టు బసవయ్య, వాకదాని రాంబాబు, మల్ల నరసింహారావు, మార్తి సురేష్,సలాం,యలమద్ది ప్రశాంత్,గండు సురేష్,గడ్డం బాబు కన్నోజు నాగచారి పాల్గొన్నారు.



# జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ పార్టీ విజయం పట్ల హర్షం

- జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా. కోట రాంబాబు
- ప్రజలు కాంగ్రెస్ వైపు ఉన్నారు



**ముదిగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ప్రజలు కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారు అని చెప్పడానికి జూబ్లీహిల్స్ లో నవీన్ యాదవ్ గెలుపు నిదర్శనం అని జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు డా.కోట రాంబాబు అన్నారు.రాష్ట్రంలో అభివృద్ధి కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అవుతుందని మరోసారి రుజువైందన్నారు. బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల వైఫల్యాలను ఎండగడుతూ, రెండేళ్లలో కాంగ్రెస్ పార్టీ చేసిన అభివృద్ధిని ప్రజలు తెలుసుకొని తీర్పు ఇచ్చారు అని అన్నారు. ప్రజా ప్రభుత్వానికి జూబ్లీహిల్స్ ప్రజలు పట్టం కట్టారు అని 25000 వేల ఓట్లు మెజారిటీతో ఎమ్మెల్యే గా గెలుపొందిన నవీన్ యాదవ్ కి మరియు జూబ్లీహిల్స్ ప్రజలకు హార్దిక శుభాకాంక్షలు తెలియజేసారు. ఇంతటి గెలుపుకు కృషి చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు మంత్రి వర్గానికి, నాయకులకు మరియు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో, సెంటిమెంట్ తో ఎన్ని రాజకీయాలు చేసినా జూబ్లిహిల్స్ ప్రజలు అభివృద్ధికి పట్టం కట్టారని అన్నారు. హైదరాబాదులో రెండుసార్లు జరిగిన ఉప ఎన్నికల్లో సిట్టింగ్ స్థానాలను ఓడించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడంతో హైదరాబాదులో కూడా కాంగ్రెస్ పార్టీ బలంగా ఉందని అన్నారు. ఇదే జోష్ రెట్టింపు స్థాయిలో చూపిస్తూ రాబోయే స్థానిక ఎన్నికల్లో తమ సత్తా చూపి అత్యధిక స్థానాల్లో గెలిచి తీరుతాం అని ఆశావ్యక్తం చేశారు.

## విద్యార్థులకు బట్టల వితరణ

- మంగల్ కంపెనీ ఎండి. గుగులోత్ రాజేందర్



**కారేపల్లి నవంబర్ 14, ప్రజా జ్యోతి:** సింగరేణి మండల పరిధిలోని వెంకట తండా గ్రామం గల పాఠశాలకు ఆ గ్రామ నివాసి మంగల్ కంపెనీ ఎండి గుగులోతు రాజేందర్ స్కూల్ కి కావాల్సిన మౌలిక వసతులు, పిల్లలకి దుస్తుల పంపిణీ శుక్రవారం మాజీ ఎంపీపీ బానోత్ దేవలనాయక్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. స్కూల్ కి సీసీ కెమెరాలు, విద్యార్థులు త్రాగు నీటి కొరకు వాటర్ ప్లాంట్, టీవీ లను బహుకరించారు. అదేవిధంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు, బ్యాడ్జి, బెల్టు అందజేశారు. ఎంఈఓ డి. ఏసుదాస్, మాజీ సర్పంచ్ వంక్ డోత్ కృష్ణ, ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొని వితరణ చేసిన రాజేందర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని దీవించి, కృతజ్ఞతలు తెలిపారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి :** భారతదేశ మొట్టమొదటి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూ జన్మదినం సందర్భంగా ఎంపీపీ ఎస్ మామునూరు హరిజనవాడ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు అనుమోలు కోటేశ్వర రావు ఆధ్వర్యంలో ముందుగా పండిట్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు ఆయనకు ఘన నివాళులు తదానంతరం స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి చక్కటి బోధనోపకరణాలను ఉపయోగించి వివిధ పాఠ్య అంశాలను బోధించారు. . పాఠశాల నందు బాలల దినోత్సవ పండుగ వాతావరణం నెలకొని ఉన్నది.స్వయం పరిపాలన దినోత్సవం లో భాగంగా ప్రధానోపాధ్యాయులగా షేక్ అస్మా. సబ్జెక్టు ఉపాధ్యాయులుగా ఎం ప్రతిష్ట పవన్ అశ్విన్ నాజియా సల్మా సమీరా కీర్తి పులగం యశ్వంత్ అఫ్రీన్ భావన షేక్ అహ్మద్ వివిధ విద్యార్థులు పాల్గొన్నారు. ఉపాధ్యాయులు బొగ్గుల మదన్ మోహన్ రెడ్డి, బోధన బోధనేతర సిబ్బంది , గ్రామ పెద్దలు విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లల కనపరిచిన ప్రతిభను మరియు విద్యార్థుల ప్రతిభ పాటలకు విద్యార్థులను ఉపాధ్యాయులను అభినందించారు.

## వివాహిత ఆత్మహత్య

**కల్లూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి :** కల్లూరు మండల పరిధిలోని పెద్ద కోరుకొండి గ్రామానికి చెందిన బండి శ్రీనివాసరావు భార్య నాగమణి గురువారం సాయంత్రం ఆత్మహత్యకు పాల్పడింది. గ్రామానికి చెందిన బండి శ్రీనివాసరావు నాగమణి దంపతులకు 2020లో వివాహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు గత కొద్ది కాలంగా నాగమణి భర్త శ్రీనివాసరావు, అత్త తిరుపతమ్మ, అదనపు కట్నం కోసం వేధింపులకు గురి చేయడంతో మనస్థాపం గురి అయిన నాగమణి ఇంట్లో ఎవరూ లేని సమయం లో గురువారం సాయంత్రం ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. ఈ మేరకు మృతురాలు తల్లి ఇచ్చిన ఫిర్యాదుతో కల్లూరు పోలీస్ స్టేషన్లో నాగమణి భర్త, అత్త పై కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు కల్లూరు ఎస్సై డి హరిత తెలిపారు.

## ప్రజా ప్రభుత్వానికి బ్రహ్మరథం పట్టిన జూబ్లీహిల్స్ ప్రజలు

- సీనియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణచంద్రారెడ్డి



**ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:** జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ విజయం పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎర్రుపాలెం మండలం సీనియర్ కాంగ్రెస్ నాయకులు యరమల పూర్ణ చంద్రారెడ్డి ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపునకు కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలే కారణంఅన్నారు. కేటీఆర్,హరీష్ రావు చేసిన తప్పుడు ప్రచారాలను జూబ్లీహిల్స్ ప్రజలు తిప్పికొట్టారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఇస్తున్న సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్ళు, రైతులకు రుణమాఫీ, ధాన్యానికి మద్దతు ధర తో పాటు బోనస్, 200 యూనిట్ ల ఉచిత విద్యుత్ ఇప్పుడు జరిగిన ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు దోహదం చేశాయని ఆయన పేర్కొన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం మల్లు భట్టి విక్రమార్క అవిశ్రాంతంగా పని చేశారని ఆయన అన్నారు.


## భరణిపాడు చెరువులో చేపపిల్లలు వదిలిన అధికారులు



**వేంసూరు నవంబర్ 14 ప్రహజ్యోతి:** వేంసూరు మండలం భరణిపాడు గ్రామంలో శుక్రవారం చేపపిల్లలు వదిలినారు, ప్రభుత్వం మత్సకారులకు బాసటగా చాలా గొప్పగా ఈ కార్యక్రమం ప్రారంభించిన విషయం తెలిసిందే అందులో భాగంగా ఈరోజు భరణిపాడు అచెమ్మ చెరువు లో చేపపిల్లలు వదిలారు, ఈ కార్యక్రమం లో వివోఆర్థివో, పంచాయతీ కార్యదర్శి అజ్మీర రాజు కాంగ్రెస్ నాయకులు మత్సకారులు పాల్గొన్నారు.

## మధుమేహ దినోత్సవం నిర్వహణ.ఏర్పాట్లు

- డా. డి. రామారావు, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :** జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ మధుమేహ దినం 'పురస్కరించుకొని ఐ.డి.ఓ.సి. ప్రాంగాణంలో నిర్వహిస్తున్నామని, జిల్లా కలెక్టర్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వస్తున్నారని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.డి.రామారావు తెలిపారు. ఉదయం 9 గంటలకు ఎస్. ఆర్. గార్డెన్స్ నుండి ఐ.డి.ఓ.సి కాంప్లెక్స్ వరకు మధుమేహ అవగాహన 2 కె. వాకథాన్ నిర్వహిస్తున్నామని, కలెక్టర్ జెండా ఊపి ప్రారంభిస్తారని,వాకథాన్ లో పోలీస్, ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొంటారని, ప్రజలు కూడా పాల్గొనాలని కోరారు. ఉదయం 10.30 నిమిషములకు ప్రజ్ఞ మీటింగ్ హాల్ లో కార్డియో , ఎండో క్రైనాలాజీ, డయాబెటీస్ స్పెషలిస్ట్ డాక్టర్లచే పేషంట్లకు, ప్రజలకు అవగాహన కల్పిస్తారని ఈ కార్యక్రమాన్ని ఎల్.ఈ.డి. టి.వి. ద్వారా ప్రసారంతో పాటు లైవ్ ను జిల్లాలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో, అర్బన్ ఆరోగ్య కేంద్రాలలో( ఆమ్ సెంటర్లలో ) , బస్తీ దవాఖానలలో ఏర్పాటు చేసిన టీ.వి.లలో వచ్చిన, తీసుకువచ్చిన పేషం ట్లు చూసే విధంగా ఏర్పాట్లు చేశామని, ఐ.డి.ఓ.సి. ప్రాంగణంలో అందరికోసం బి.పి, షుగర్ పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నామని,ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదిక వద్ద జిల్లా కలెక్టర్ ప్రపంచ మధుమేహ దినోత్సవం ఉపన్యాసాన్ని ఇస్తారని,కార్యక్రమాన్ని డిప్యూటీ డి.ఎం.హెచ్.ఓ. డా. బి. చందు నాయక్ ఏర్పాట్లు టీంలను ఏర్పాటుచేసి పర్యవేక్షణ చేస్తున్నారని, కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.రామారావు తెలిపారు.

## న్యూ లక్ష్మీపురం పాఠశాలలో బాలల దినోత్సవం

- విద్యార్థులకు ఎంఈఓ శుభాకాంక్షలు, నగదు ప్రోత్సాహం



**ముదిగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** ముదిగొండ మండల పరిధిలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, న్యూ లక్ష్మీపురం లో శుక్రవారం బాలల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) డి. రమణయ్య ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండల విద్యాశాఖ అధికారి డి. రమణయ్య బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి, వారికి పంచిపెట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ ప్రథమ ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని జరుపుకునే ఈ బాలల దినోత్సవం చిన్నారులందరి జీవితంలో ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, ఉత్సాహంగా చదువుకొని దేశానికి మంచి పౌరులుగా ఎదగాలని సూచించారు. ఈ సందర్భంగా ఎంఈఓ రమణయ్య విద్యార్థులను ప్రోత్సహిస్తూ వారికి కొంత నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు. విద్యార్థులు ఈ ప్రోత్సాహకాన్ని మంచి పుస్తకాలు లేదా చదువుకు ఉపయోగపడే వస్తువుల కోసం వినియోగించుకోవాలని కోరారు. అనంతరం న్యూ లక్ష్మీపురం మండల పరిషత్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు గ్రామస్తులతో కలిసి పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు,ఇంగ్లీష్ డిక్షనరీలు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు మరియు విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నగదు రహిత లావాదేవీలు ఉల్లాస్ పై శిక్షణ



**ముదిగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి):** జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ సెర్ప్ వారి న్యూ లక్ష్మీపురం గ్రామ ప్రశాంతి గ్రామసంఖ్య పరిధిలో ఉన్న స్వయం సహాయక సంఘ సభ్యులకు నగదు రహిత లావాదేవీల పై శిక్షణ ఇవ్వడం అలాగే ఉల్లాస్ శిక్షణ కార్యక్రమం ఇవ్వటం జరిగినది ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ కోఆర్డినేటర్ భీష్మ, వీఓఏ సుభాషిణి , సీఆర్పీస్, సైదమ్మ,, వెంకటరమణ వీఓ ఓబీ లు అధ్యక్షులు వెంకట లక్ష్మి, పద్మ, విజయలక్ష్మి, ఉమా, అమరావతి పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పంచాయతీ సెక్రటరీ సురేష్ ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయులు కిషన్ హాజరు అయ్యారు.

# ముహూర్తం ఖరారు...సర్పంచ్ ఎన్నికల నోటిఫికేషన్ కు లైన్ క్లియర్




ఎర్రుపాలెం ప్రజా జ్యోతి: జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం అధికార కాంగ్రెస్ ప్రభుత్వానికి ఊహించని ఉత్సాహాన్ని, రాజకీయంగా కొత్త బలాన్ని ఇచ్చింది. ఈ గెలుపును పునాదిగా చేసుకుని..ప్రభుత్వం ఇక స్థానిక సంస్థల ఎన్నికలకు పూర్తి స్థాయిలో సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా.. గ్రామీణ ప్రాంతాల్లో తమ పట్టును మరింత బలోపేతం చేసుకోవడానికి ఈ ఎన్నికలను ఒక సువర్ణావకాశంగా కాంగ్రెస్ భావిస్తోంది. ఈ మేరకు ఈ నెల 17వ తేదీన తెలంగాణ కేబినెట్ సమావేశం నిర్వహించనున్నారు. దీనిలో స్థానిక సంస్థల ఎన్నికలపై నిర్ణయం తీసుకునే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి.స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి బీసీ (వెనుకబడిన తరగతుల) రిజర్వేషన్ల అంశం ప్రభుత్వం ముందు ఉన్న అతిపెద్ద సవాలుగా మారింది. గతంలో ప్రవేశపెట్టిన 42 శాతం బీసీ రిజర్వేషన్లకు చట్టపరమైన (లీగల్)సమస్యలు, అడ్డంకులు ఎదురవుతున్న నేపథ్యంలో.. అధికారులు మరో నివేదికను సిద్ధం చేశారు.సుప్రీం కోర్టు ఆదేశాల ప్రకారం.. షెడ్యూల్డ్ కులాలు (ఎస్సీ), షెడ్యూల్డ్ తెగలు (ఎస్టీ), బీసీలకు కలిపి మొత్తం రిజర్వేషన్లు ఎట్టి పరిస్థితుల్లోనూ 50 శాతం మించకూడదు. ఈ న్యాయపరమైన పరిమితిని దృష్టిలో ఉంచుకుని.. మొత్తం 50 శాతం పరిమితిలోనే బీసీలకు రిజర్వేషన్లు కేటాయించేలా అధికారులు మార్గాలను అన్వేషించారు. దీనికి సంబంధించి ఒక సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించారు.బీసీ రిజర్వేషన్లను 50 శాతం పరిమితికి లోబడి కేటాయించడం వల్ల, కొన్ని వర్గాల నుంచి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉందని ముఖ్యమంత్రి భావిస్తున్నారు. ఈ నేపథ్యంలో.. ముఖ్యమంత్రి మంత్రులకు కీలక సూచనలు ఇచ్చినట్లు సమాచారం. బీసీల నాయకులతో, ప్రజాప్రతినిధులతో మాట్లాడి.. న్యాయపరమైన చిక్కుల కారణంగానే ఈ నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని, ఇది కేవలం తాత్కాలికమేనని వివరించాలని ఆయన సూచించినట్లు తెలుస్తోంది. బీసీ సంక్షేమం పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని, భవిష్యత్తులో వారికి మరింత న్యాయం చేసే ప్రణాళికలను వివరించడం ద్వారా ఎన్నికలకు వెళ్లాలని కాంగ్రెస్ వ్యూహం రచిస్తోంది.

**ప్రస్తుత పరిణామాలు గమనిస్తే..** స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్ ఈ నెలాఖరులోగా లేదా తదుపరి నెల మొదటి వారంలోగా వచ్చే అవకాశాలు మెండుగా ఉన్నాయి. ఈ ఎన్నికలు గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో కాంగ్రెస్ పార్టీకి కొత్త స్థానిక నాయకత్వాన్ని అందించి, పార్టీ బేస్ ను మరింత బలోపేతం చేస్తాయని ప్రభుత్వం ఆశిస్తోంది. అలాగే.. ఎన్నికల తర్వాత కూడా తమ ఆరు గ్యారంటీల అమలుకు స్థానిక సంస్థల ద్వారా మరింత వేగం పుంజుకోవచ్చని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఈ స్థానిక ఎన్నికలు తెలంగాణ రాజకీయాలపై, ముఖ్యంగా గ్రామీణ ఓటర్లపై కాంగ్రెస్ పట్టును స్పష్టంగా తెలియజేస్తాయి. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక విజయం తర్వాత కాంగ్రెస్ కు ఆత్మవిశ్వాసం పెరిగిపోయింది.. ఈ ఊపులోనే స్థానిక సంస్థలకు వెళ్తే బాగుంటుంది అనేది ప్రభుత్వం భావిస్తోంది.

## తెలంగాణా ప్రభుత్వం చేపట్టే సంక్షేమ పథకాలకు ప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పే

- జూబ్లీహిల్స్ లో కాంగ్రెస్,విజయం
- కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి



ఎర్రుపాలెం ప్రజా జ్యోతి:తెలంగాణాలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల వల్లే ప్రజలు ఇచ్చిన ప్రజాతీర్పే జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ఘన విజయం అని ఎర్రుపాలెం మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూబ్లీహిల్స్ కు జరిగిన ఉపఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయాన్ని సాధించిందని ఇది ప్రజా విజయం అని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంపై ప్రజలకు ఉన్న విశ్వాసం ఈ విజయం ద్వారా తెలియజేశారని అలాగే ఉపముఖ్యమంత్రి వర్యులు బట్టి విక్రమార్క పడిన కష్టానికి ప్రతిఫలమే ఈ విజయమని ఆయన అన్నారు.

## మంత్రి తుమ్మలకు జన్మదిన శుభాకాంక్షలు ఏఎంసి దోమా



సత్తుపల్లి నవంబర్14 (ప్రజా జ్యోతి):అభివృద్ధి ప్రదాత,తెలంగాణ రాష్ట్ర ముద్దుబిడ్డ, రైతుల పాలిటి పెన్నిధి,అపర భగీరధుడు,రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పుట్టినరోజు వేడుకలు శనివారం కావటంతో, సత్తుపల్లి,వేంసూర్ మార్కెట్ చైర్మన్ దోమ ఆనందబాబు, వ్యవసాయ శాఖ సిబ్బంది ద్వారా ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆయన 40 సంవత్సరాల రాజకీయ చరిత్రలో అభివృద్ధి ఆయుధంగా,రైతుల కోసం తనదైన శైలిలో ఎన్నో పథకాలను తీసుకువచ్చి, భూమిని నమ్ముకోండి అదే మిమ్మల్ని అభివృద్ధి చేస్తుంది అనే నినాదంతోటి ఎందరికో రైతులకు ఆదర్శప్రా యుడుగా, స్ఫూర్తి ప్రదాతగా ఉన్న ఆయన ఎన్నో పదవులు చేసి,ఎందరికో సేవలు చేసిన వ్యక్తి, ముున్ముందు రాష్ట్ర ప్రజలకు మరింత సేవ చేసే విధంగా,వారికి దేవుడు అష్టైశ్వర్యాలు,ఆరోగ్యాన్ని ప్రసాదించాలని వ్యవసాయ మార్కెట్ తరపున శుభాకాంక్షలు తెలియజేశారు.

## గంగారంలో జూబ్లీహిల్స్ విజయోత్సవ సంబరాలు

సత్తుపల్లి నవంబర్14(ప్రజా జ్యోతి):జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ప్రకటించిన ఫలితాల్లో భాగంగా,మండల పరిధిలోని గంగారం గ్రామంలో గల మధుబాబు యూత్ సభ్యుల ఆధ్వర్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. గంగారం అభివృద్ధి ప్రదాత దాసరి వెంకటరామిరెడ్డి (చిట్టి నాయన) వారి తనయుడు మధుమోహన్ రెడ్డి (మధుబాబు) ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ 24,729 మెజార్టీ తోటి గెలవడంతో, యూత్ సభ్యులు గంగారం రింగ్ సెంటర్లో కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి, ఒకరికొకరు ఆనందాన్ని వ్యక్తం చేసుకున్నారు. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అమలుపరిచిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిరుపేదలకు ఎంతగానో ఉపయోగపడ్డాయని, సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీనివాస్ రెడ్డిల, సహకారంతో ప్రజా పాలన ముందుకు సాగుతుందని, అనేక పార్టీలు ఎత్తుగడలు వేసినా, ఓటుతో జవాబు ఇచ్చామని,ఇలాంటి మెజారిటీ రావడం చాలా అదృష్టం అని, జూబ్లీహిల్స్ ప్రజలకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోలగట్ల చెన్నకేశవరావు,యామాల ముత్యాలరావు,కావేటి అప్పారావు, బండారు మారే శ్వరరావు, బత్తుల నారాయణ,చెమట వెంకటేశ్వరరావు,ఎస్ కే సుభాని,కోటమర్తి జవహర్లాల్, కోటమర్తి రమేష్ ,జల్లిపల్లి వాసుదేవరావు, కాలసాని, బెజవాడ మనోజ్, నాగేశ్వరరావు, చిన్ని, వెంకటేశ్వరరావు ,ఊకే చలమారావు, కోటా శీను, కాంగ్రెస్ అభిమానులు గ్రామస్తులు పాల్గొన్నారు.



## ఆదిరాజు సీతారామారావు మరణం తీరని లోటు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి :స్థానిక రెవెన్యూ శాఖలో సుదీర్ఘ కాలం సేవలందించి, పదవి విరమణ పొందిన తర్వాత కలెక్టరేట్లోని వివిధ శాఖల అధికారులు, సిబ్బందికి స్వచ్ఛందంగా సహకరిస్తూ శుక్రవారం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆదిరాజు సీతారామారావు మృతి తీరని లోటని జిల్లా కలెక్టర్ అనుదీప్ ఒక ప్రకటనలో తెలిపారు. పదవి విరమణ పొందిన ఉద్యోగి అయిన కీలకంగా ఉంటూ ఉద్యోగులు, అధికారులకు స్వచ్ఛందంగా సహకరించే మంచి వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని అన్నారు. గతంలో సీతారామారావు ఎందరో కలెక్టర్లకు సీసీగా పనిచేయడంతో పాటు తహసిల్దార్ గా పనిచేసి పదవీ విరమణ పొందారని, పదవీ విరమణ అనంతరం గత 10 సంవత్సరాలకు పైగా ఖమ్మం కలెక్టరేట్లో తన అనుభవంతో సమావేశాల మినిట్స్ రాస్తూ, ఉత్తర ప్రత్యుత్తరాలు తదితర అంశాలలో అధికారులకు ఉద్యోగులకు సహకరిస్తూ అందరి మన్ననలు పొందారని, వారి సేవలు మరవలేనివాని అన్నారు. మంచి అనుభవజ్ఞుడైన వ్యక్తి ని కోల్పోవడం బాధతో పాటు, తీర్చలేని లోటని కలెక్టర్ అన్నారు. సీతారాములు కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలుపుతూ, ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు.

## సొసైటీ నూతన సిఓగా భాష

- అభినందించిన ఎమ్మార్పీఎస్ నాయకులు



ముదిగొండ నవంబర్ 14 (ప్రజా జ్యోతి) :ముదిగొండ మండల సొసైటీ నూతన సిఓగా భాష బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ముదిగొండ మండల ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు వారిని కలిసి శాలువతో సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జాతీయ సీనియర్ నాయకులు పులిపాటి ప్రకాష్ మాదిగ, జిల్లా సీనియర్ నాయకులు గూడూరు వీరస్వామి మాదిగ, ముదిగొండ మండల ఇన్చార్జ్ లంజపల్లి భద్రం, మండల్ మండల నాయకులు రామకృష్ణ, ఎమ్మార్పీఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బాల దినోత్సవ వేడుకలు


- జే ఎస్ ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యార్థులకు టై, బెల్ట్, షూ వితరణ





కల్లూరు నవంబర్ 14 ప్రజా జ్యోతి :కల్లూరు మండలం కప్పల బంధం మరియు చంద్రుపట్ల గ్రామాల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవం వేడుకలు జరిగాయి. చాచా నెహ్రూ జయంతి సందర్భంగా 50 మంది విద్యార్థులకు సుమారు 25 వేల రూపాయల విలువ చేసే టై, బెల్ట్, షూ, సాక్స్, లను జె ఎస్ ఆర్ ట్రస్ట్ చైర్మన్ జాస్తి శ్రీనివాసరావు విద్యార్థులకు అందించారు. జె ఎస్ ఆర్ మాట్లాడుతూ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కప్పల బంధం గ్రామస్తులు గా మేము ఎప్పుడు సహాయ సహకారాలు అందిస్తామని, పాఠశాల అభివృద్ధికి ట్రస్టు ద్వారా సహకరిస్తామని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పత్తిపాటి నివేదిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులు గన్నవరపు రామకోటేశ్వర రావు, ఉపాధ్యాయురాలు ఎం నవ్య శ్రీ, చంద్రు పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయులు బోబోలు శ్రీనివాసరావు, జి. శ్యామలత, పద్మ సిహెచ్ శ్రీనివాసరావు పిఆర్పి అధ్యక్షులు రమేష్ జనరల్ సెక్రెటరీ చాంద్, గ్రామస్తులు జిల్లెల్ల కృష్ణారెడ్డి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు, పాల్గొన్నారు.

# నాటి నుండి నేటి వరకు...
# తుమ్మల పెను సంచలనం

- రాజకీయాల్లోనే ఒక పెను సంచలనం తుమ్మల
- ఖమ్మం జిల్లా ముద్దుబిడ్డ తుమ్మల నాగేశ్వర రావుకి జన్మదిన శుభాకాంక్షలు
- పేదల పాలిటీ పెన్నిధి... పేదల ఆశాజ్యోతి తుమ్మల

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి** : తుమ్మల తన రాజకీయ అరంభంలో ఒక ముఖ్యమంత్రి చేసిన వ్యక్తిని, ఆ మాజీ ముఖ్యమంత్రీని మించిన కొడుకుని ఏకకాలంలో రాజకీయముగా సమర్ధముగా ఎదురుకోవడమే నాటి రాష్ట్ర రాజకీయాలోనే ఒక పెను సంచలనం నాటి నుండి నేటి వరకు తుమ్మల రాజకీయ జీవితంలో అన్ని సంచలనాలే... నాయకులని పొగడటం కోసము అతిశయోక్తులు అయిన చాణక్యము, చతురత, వ్యవహారదక్షత, పరిపాలనదక్షత, అభివృధిప్రదాత,అపరభగీరథ అంటుంటారు. కానీ ఇవి అన్ని కలగలిన ఆలోచనా రూపానికి మానవ స్వరూపం మన తుమ్మల. రాజకీయ జీవితాన్ని ఓటమితో మొదలుపెట్టి ఆ తరువాత కూడా గెలుపోటములు సగం – సగం అయిన కూడా ఎప్పుడు,ఎక్కడ ఒక్క అడుగు తగ్గకుండా, ఒక్క రక్తం చుక్క చిందకుండా కాంగ్రెస్, కమ్యూనిస్టుల కంచు కోటలో తన యంత్రాగాన్ని ఏర్పాటు చేసుకున్న రాజకీయశిల్పి తుమ్మల. నలబై సంవత్సరాల తుమ్మల రాజకీయ జీవితంలో ప్రత్యర్థులు గడ్డి పరకలుగా భావించిన వారిని గడ్డ పలుగులుగా మార్చుకొని శత్రుదుర్భేధ్యం అనుకున్న కోటలను పేకమేడలులాగా కూల్చివేసిన ఘనత తుమ్మల సొంతం. ఇలా తయారుచేసుకున్న ప్రతి కార్యకర్తలను సుదీర్ఘముగా తన వెంట అంటిపెట్టుకున్న నేత తుమ్మల. రాజకీయముగా విభేదించి వెళ్లిన వారు కూడా వేలు ఎత్తి చూపలేని నిజాయితీ, నిబద్ధత, విలక్షణ వ్యక్తిత్వం తుమ్మలకే సొంతం తుమ్మల రాజకీయ యంత్రాంగము లోతు బయటి నుండి చూసే వారికీ ఊహకి అందనిది. ప్రత్యర్థుల అంచనాలకు మించినది. అందుకే గెలుపు, ఓటములు తుమ్మల తట్టుకోగలిగేరు. ఆయన రాజకీయ యంత్రాంగ నిర్మాణంలో ఉన్న ఆలోచన సామర్థ్యమే నేడు ఖమ్మం జిల్లా రాజకీయాల్లో తుమ్మలను ఒక శిఖరముగా నిలిపింది.. ఆ మెరు శిఖరానికి జన్మదిన శుభాకాంక్షలు.




## జాతీయ హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో వ్యాసరచన పోటీలు



**ముదిగొండ నవంబర్ 14(ప్రజా జ్యోతి):** బాలల దినోత్సవం జవహర్ లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా ముదిగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు నెహ్రూ యొక్క బయోగ్రఫీ పై వ్యాసరచన పోటీ నిర్వహించడం జరిగింది. ఈ వ్యాసరచన ఎగ్జామ్ రాసిన విద్యార్థుల్లో మొదటి ప్రైజ్ బి.వి ఘ్నేశ్వరి పదో తరగతి ముదిగొండ తాసిల్దార్ సునీత ఎల్జిబిత్ మరియు జాతీయ హ్యూమన్ రైట్స్ ముదిగొండ మండల అధ్యక్షులు యూత్ లీడర్ మల్లారపు ఉపేందర్ చేతుల మీదుగా అందుకున్నారు, రెండవ ప్రైజ్ పి.ఈశ్వరి( ఎనిమిదవ తరగతి ) ముదిగొండ ఆర్ఐ కళ్యాణి చేతుల మీదుగా అందుకున్నారు మూడవ ప్రైజ్,ఆర్.పూజ ( పదవ తరగతి ) ముదిగొండ హైస్కూల్ హెడ్మాస్టర్ కంభపాటి శాంతి చేతుల మీదగా అందుకున్నారు.ఈ కార్యక్రమాల్లో టీచర్స్ పి. సుభాషిని,టీ స్వరూప,. వీరభద్రం, పి టి రామారావు, రేణుక, బాలకృష్ణ, తిరుపయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** ఖమ్మం రూరల్ మండలం మల్లెమడుగు పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు నిర్వహించారు నవంబర్ 14న జవహర్ లాల్ నెహ్రూ జన్మదినాన్ని పురస్కరించుకొని బాలల దినోత్సవం పేరెంట్ టీచర్ మీటింగ్ తో కలిపి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరుపుకున్నామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె .సాంబమూర్తి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థినీ విద్యార్థులు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు ఇందులో బాలికల అక్రమ రవాణా అనే నాటిక ఎంతో ఆకట్టుకుంది, దేశ నాయకుల వేషధారణ ఎంతో ఆకర్షణీయంగా నిలిచాయని వారు తెలియజేశారు, ఈ సందర్భంగా నిర్వహించిన వ్యాసరచన డ్రాయింగ్ వకృత్వ సాంస్కృతిక దేశ నాయకుల వేషధారణ లలో పాల్గొని విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానోపాధ్యాయులు చేతుల మీదుగా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# న్యూడెమోక్రసీ, రైతు కూలీ సంఘం ఏఐకేఎంఎస్ నాయకులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

- న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునూరి మధు డిమాండ్
- ఈనెల 13న రైతాంగ సమస్యలు పరిష్కారం కోరుతూ ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు శాంతియుతంగా ధర్నా
- రఘునాధపాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో కేసులు పెట్టడాన్ని

సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండిస్తుంది.

**తిరుమలాయపాలెం, నవంబర్ 14, ప్రజా జ్యోతి** :తిరుమలాయపాలెం మండలంలో పత్రిక విలేకరుల సమావేశంలో శుక్రవారం సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు అవునురి మధు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నియంతృత్వ ధోరణి అవలంబిస్తూ రైతులకి అందవలసిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక మద్దతు ధరలు లేక అనేక ఇబ్బందులు పడుతూ వారం రోజుల క్రితం కురిసిన ముంతా తుఫాను కారణంగా చేతికొచ్చిన పంట నేలపాలై తడిసి ముద్దయి రైతులు ఇబ్బంది పడుతుంటే అఖిల భారత రైతు కూలీ సంఘం వారం రోజులుగా పంటలను పరిశీలన చేసి మండల కేంద్రాలలో రెవిన్యూ అధికారులను కలిసి జిల్లా కేంద్రంలో కలెక్టర్ ని కలిసి వ్యక్తిగత దరఖాస్తులతో నిన్న 13వ తారీకు నాడు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమం చేపట్టటం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులను గాని పోలీస్ అధికారులను గాని ప్రభుత్వ కార్యాలయాలను గాని ధ్వంసం చేసినటువంటిది ఏమీ లేదు మా పార్టీ కార్యకర్తల పైన మా రైతాంగం నాయకత్వం పైన అక్రమంగా అన్యాయంగా కేసులు పెట్టి చట్టాన్ని తన చేతిలోకి తీసుకోవడం సరైనది కాదు అని ప్రజల పక్షాన రైతుల పక్షాన నిలబడి కొట్లాడే ఎర్ర జెండా లాంటి పార్టీలకు మద్దతు తెలియజేయాల్సింది పోయి అక్రమంగా



దౌర్జన్యంగా కేసులు పెట్టి నిర్బంధిస్తామని అంటే ప్రజా ఉద్యమాలను అనేక పార్టీలను కలుపుకొని, ప్రజా సంఘాలను కలుపుకొని, రైతు సంఘాలను కలుపుకొని రానున్న రోజులలో మరో ఉద్యమం చేయటం కూడా సిద్ధం అవుతామని వారు అన్నారు దేశవ్యాప్తంగా మా నాయకత్వం పై పెట్టిన కేసులను ఎలాంటి షరతులు లేకుండా ఎత్తివేయాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి రాజేంద్రప్రసాద్, తిరుమలయపాలెం మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్, డివిజన్ నాయకులు పోలే పొంగు నాగయ్య, గొర్రెపాటి వీరస్వామి, అచ్చా ఉప్పలయ్య, ఐ ఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సుభహాన్ నాయకులు బ్రహ్మచారి, వెంకటేశ్వర్లు, షబ్బీర్, మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.